



సిసి రోడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నగరవ్యాప్తంగా డ్రైన్లు, సిసి రోడ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో గురువారం కమిషనర్ పర్యటించారు. సివిల్ వర్క్స్ నిర్మాణాలకు అవసరమైన అన్ని ప్రణాళికలను అధికారులు అందరూ సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు. 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ ప్రాంతంలో కమిషనర్ పర్యటించి డ్రైను కాలువ పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు. వనంతోపు ప్రాంతంలో జరుగుతున్న డీసిల్టేషన్ పనులను తనిఖీ చేసి సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వి.ఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు.



తల్లికి వందనం..తప్పుల తడక..!

రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాది పూర్తయింది. సూపర్ సిక్స్ ..పథకాల అమల్లో భాగంగా గురువారం 'తల్లికి వందనం' పథకం అమలుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నిధులు విడుదల చేస్తున్నామని, తల్లుల ఖాతాల్లో పడుతుందని స్వయంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. రాత్రి వరకు ఒక్కరి ఖాతాలోనూ నగదు పడలేదు. అనేక నిబంధనలు పెట్టి పెద్దఎత్తున కోత విధించించారు. తల్లికి వందనంకు సంబంధించి డిఇఒకు కనీస సమాచారం లేదు. ఏ శాఖకు ఇందులో బాధ్యతలేదు. సచివాలయాల్లోనూ సమాచారం లేదు. విధి విధానాలులేవు, అంతా తప్పుల తడకగా కనిపిస్తోంది.

- ◆విధివిధానాలు కనిపించడం లేదు
- ◆ఒక్కరికీ నగదు జమ కాలేదు
- ◆విద్యార్థులపై అనర్హత వేటు
- ◆జిల్లా కేంద్రంలో సమాచారం నిల్
- ◆అయోమయంలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్‌సిక్స్‌లో భాగంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమ్మఒడి' పథకం పేరు మార్పు చేసి ' తల్లికి వందనం ' గా మార్పు చేసింది. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యాపితంగా తల్లుల ఖాతాల్లో నగదు పడుతుందని మంత్రి లోకేష్ తెలిపారు. పాఠశాలకు వెళ్లే ప్రతి బిడ్డకూ రూ. 15 వేలు ఇస్తామని, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మంత్రిలోకేష్ మాత్రం రూ. 13 వేలు ఇస్తామని, రెండు వేలు మరుగుదొడ్లు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం వినియోగిస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం నుంచి తల్లిదండ్రులు నగదు కోసం ఆన్‌లైన్‌ల్లో వెతుకులా డుతున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటివరకు తల్లికివందనంకు సంబంధించి విధివిధానాలు రూపొందించలేదని తెలుస్తోంది. ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే జాబితా సిద్ధం కాలేదు. గతంలో డిఇఒ కార్యాలయం, డిఆర్‌డిఎ పీడీ ద్వార గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితా తయారుచేసి పంపేవారు. గురువార ఉదయం వరకు సచివాలయాలకు ఏలాంటి సమాచారమూ లేదు. సాయంత్రం జాబితా ఇచ్చి అర్హులు, అనర్హులు అంటూ జాబితా పంపారు. సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల్లో జాబితా ప్రదర్శించారు.

కొత్తనిబంధనలు..అనర్హతవేటు..!

రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకానికి అనేక నిబందనలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటి వరకు తల్లిదండ్రులు తమ పిల్లలు ఎంత మంది



ఉంటే అంతమందికి వస్తుందని ఆశపడ్డారు. ఇప్పుడు రూ.15 వేలను రూ.13 వేలకు తగ్గించారు. ఇంతటితో ఆగకుండా పాత నిబంధనలకు , కొత్త నిబంధనలు జోడించినట్లు తెలిసింది.1 నాలుగు చక్రల వాహనం ఉండకూడదు..2 ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదు..3 కరెంట్ బిల్లు 300 యూనిట్స్ మించి ఉండకూడదు. 4 ఇన్‌కమ్ టాక్స్ చెల్లించకూడదు..5 కుటుంబం నెల ఆదాయం రూ. 12 వేలకు మించకూడదు. 6. 1000 చదరకు ఇల్లు ఉండకూడదు. ఈ నిబంధనలు సచివాలయాల్లోని జాబితాలో కనిపిస్తున్నాయి. అందుకే అనర్హ త ప్రకటించామనే అధికారులు చెబుతున్నారు. దీంతో ఎవకి తల్లికి వందనం వస్తుందోననే ఆందోళన అందరిలో కనిపిస్తుంది...

జిల్లా అధికారులకు సమాచారం నిల్ .!

తల్లికి వందనం పథకంకు సంబందించి జిల్లాలో ఏ ఒక్క అధికారికి వద్ద సమాచారం లేదు. విద్యార్థులకు సంబందించిన అంశం కావడంతో ఎంత మంది అర్హులు, అనే జాబితా డిఇఒ వద్ద ఉంటాల్సి ఉంటుంది. ఈ విషయమై " ప్రజాశక్తి" సంప్రదించగా " మా వద్ద ఎలాంటి జాబితా , సమాచారం లేదు. మాకు సంబందం లేదు. అంతా సచివాలయాలు చూసుకుంటున్నాయి .నేరుగా విజయవాడ నుంచే చూస్తున్నారు " అని సమాచారం ఇచ్చారు. డిఆర్‌డిఎ పిడిని సమాచారం అడితే " మా వద్ద సమాచారం లేదు. మాకు సంబందం లేదు " అని సమాచారం ఇచ్చారు. జిల్లాలోని ఏ ఒక్క అధికారి వద్ద అర్హత జాబితా, ఎంత మంది అర్హులు, ఎవరికి ఇస్తున్నారు. ఎలాంటి సమాచారం. లేదు. ఒక వేళ గురువారం రాత్రికి నగదు జమచేసినా తల్లిదండ్రుల్లో ఆందోళనలు కనిపించేలా ఉన్నాయి. ఉన్నతాధికారులైనా సమాచారం ఇవ్వాల్సి ఉంది.

చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు

బడిఈడు చిన్నారులందరిని బడికి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయ భాస్కర్‌రావు అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నగరంలోని గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు ప్రారంభించారు. డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరికి క్రమంతప్పకుండా బడికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలకార్మికులుగా వారిచేత పనులు చేయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ కూడా ఆలోచించి బాలలకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్నందున బాలబాలికలందరినీ బడికి పంపించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు.కార్మికశాఖ ఎడి గౌస్‌బాషా, ఐసిడిఎస్ పిడి అనూరాధ, సిడిపివో అరుణ, బాలల సంరక్షణ అధికారులు సురేష్, సమత ఉన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్‌ఒ



జెడ్‌పి స్థాయీ సంఘాల సమావేశం

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘాల సమావేశం చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన 7 స్థాయి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశాలకు జిల్లాలోని పలు ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరయ్యారు. పలు విభాగాలకు సంబంధించి అనేక అంశాలను చర్చించారు. జెడ్‌పి సిఇఒ మోహన్ రావు , జెడ్పిటిసిలు, నెల్లూరు,తిరుపతి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ సరికాదు : వడ్డే

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

బలవంతపు భూసేకరణ సరికాదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు రావు పేర్కొన్నారు. గురువారం ఆయన గూడ్లూరు మండలంలోని రామాయపట్నంలో ఏర్పాటయ్యే పోర్టు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో పర్యటిం చారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, రైతు నాయకులు చుండూరు రంగారావు, సిపిఐ ప్రకాశం జిల్లా నాయకులు వీరారెడ్డి, అమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు, సిపిఐ మహిళా నాయకురాలు అరుణ, సామాజిక ఉద్యమ నాయకులు బి వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు సిపిఐ కందుకూరు కార్యదర్శి సురేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ పోర్టు పరిధిలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడంతోపాటు రైతులు, వారి కింద ఆధారపడ్డ కూలీలు, అనుబంధ వర్గాలకు న్యాయం చేసినతర్వాతే భూసేకరణ చేయాలని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం భూములను చౌకగా కట్టబెట్టడానికి 2013 భూసేకరణ చట్టాన్ని రాష్ట్రంలో సవరించిందన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బదీయొద్దని హితవు పలికారు. ఆయన వెంట పలువరు నాయకులు, రైతులు ఉన్నారు.



నాయకులతోచర్చిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

పాఠశాలలలో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ తగ్గించడం.. ఎన్రోల్మెంట్ పెంచడం, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా పాఠశాలల పునఃప్రారంభం రోజు నుంచే క్యాలిటీ బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నట్లు ఎంఇఒ గోవర్ధన్ తెలిపారు. ఆయన గురువారం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించినట్లు తెలిపారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్‌పి సిఇఒ మోహన్ రావుతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకం కింద టైపిస్ట్‌గా ఒకరికి ఉత్తర్వులు అందజేసారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక అక్షరభ్యాసం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని చినలాటరపీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సామూహిక అక్షరభ్యాసం జరిగింది.సిడిపిఒ మాధవి లత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. స్కూల్ టీచర్స్ ఎస్ .శ్రీనివాసరావు. డి. మాల్యాద్రి. అంగన్‌వాడీలు ఎస్ .పద్మావతి. సి.హెచ్. ధనలక్ష్మి. బీ. వి సుబ్బమ్మ. ఆదిలక్ష్మి. అంగన్వాడి ఆయా బి .ప్రియాంక పాల్గొన్నారు.



కెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన వారు కెవైసి చేయించుకోవాలని వ్యవసాయాధికారి రవికుమార్ తెలిపారు. గ్రామ వ్యవసామయ, ఉద్యాన సహా యకులువచ్చినప్పుడు గానీ, లేదా వారిని సంప్రదించి కెవైసి చేయించుకోవాలన్నారు.

నేడు ఫీజు పోరు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అనుబంధ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 13న జరగున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ విద్యార్థి యువజనలకు పిలుపునిచ్చారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు రియంబర్స్మెంట్లు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిం చకుండా కల్లబొల్లి మాటలతో సంవత్సరకాలం కూటమి ప్రభుత్వం యువతను దగా చేసిందన్నారు.



బుర్రా మధుసూదన్ యాదవ్,

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రం నిర్వహించారు. న్యాయవాది పోకూరి కోటయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 12న బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం 2002లో నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఎం. అయ్యప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో చట్టాలపై ఉన్న అవగాహన కీలకమైదన్నారు. ఆరేళ్లలోపు లోపు పిల్లల సంరక్షణ నిర్బంధ విద్య ప్రభుత్వ బాధ్యత అన్నారు.కరస్పాండెంట్ జి .రామారావు, కె సురేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న పోకూరి కోటయ్య

ప్రజల ఆకాంక్షల మేరకు పాలన

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం నియోజ కవర్గంలో కూటమి నేతలు, కార్యకర్తలు గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని టిడిపి ఆఫీసు నుండి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు కూటమి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు.మహిళలు, యువత బాణా సంచాలు, డీజే సంగీతంతో ర్యాలీ చేపట్టారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆకాంక్షలను కోసం భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో శక్తివంచన లేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. ర్యాలీ ముగిసిన తర్వాత నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భారీ కేకును కూటమి నాయకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల జనసేన అధ్యక్షులు కొణిదల శీను, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గుండవరపు నరసింహారావు,తల్లపనేని రవీంద్రబాబు,పబ్బిశెట్టి వరదరాజ, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య , రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, పి మహేష్, మోదడుగు వెంకటేశ్వర్లు ఉన్నారు.



యువతకు అన్యాయం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

కూటమి ప్రభుత్వంలో యువతకు అన్యాయం జరుగుతోందని జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున విమర్శించారు. గురువారం నెల్లూరు రాంజీ నగర్ లోని వైఎస్ఆర్సిపి సిటీ కార్యాలయంలో యువజన విద్యార్థి విభాగాలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన దుర్మార్గంగా సాగిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నేడు ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న నాయకులు

సిబ్బంది పనితీరును మెరుగుపడాలి

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జోన్-3 ఆర్‌టిసి ఈడి నాగేంద్ర ప్రసాద్ గురువారం కందుకూరు ఆర్‌టిసి డిపోను సందర్శించారు. గ్యారేజీలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. బస్ స్టేషన్ పరిశుభ్రత ను కొనసాగించాలని సూచించారు. ఉద్యోగుల, సిబ్బంది సమీక్ష బస్సులు , బస్ స్టేషన్ లలో కోడ్‌ల ప్రాముఖ్యతను వివరించారు. డిఎం ఆర్. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ ప్రసాదు ఉన్నారు.

యూరాలజీ వ్యాధులకు ఆధునిక వైద్యసేవలు

నెల్లూరు : యూరాలజీకి సంబంధించి మూత్ర పిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం, పురుషులలో వషణాలు, ప్రొస్టేట్ గ్రంధి, శిశ్నం వంటి అవయవాల వ్యాధులకు నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందు బాటులో ఉన్నాయని హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ గోకుల్ నచికేత్ పేర్కొన్నారు. యూరాలజీకి సంభందించిన వ్యాధులు, నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలపై డాక్టర్ గోకుల్ నచికేత్ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మాట్లాడారు. యూరాలజీలో సమస్యల్లో కిడ్నీలో రాళ్లు ఏర్పడటం పెద్ద సమస్యన్నారు. కిడ్నీలో రాళు ఏర్పడితే తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయని వీటిని మందులతో, లేజర్ కిరణాలతో కరిగించడం లేదా శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చున్నారు. యూరాలజీ వ్యా ధులు, సమస్యలతో బాధపడే వారు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది టీడీపీ అజెండా అని సొసైటీ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గురువారం తో టపల్లిగూడూరు మండలం పేడూరు పంచాయతీ కొలిది బ్బ గిరిజన కాలనిలో గహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మొత్తం 30 గిరిజన గహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. టిడిపి మండల కార్యదర్శి ముత్యాలు శ్రీని వాసులు, టీడీపీ నాయకులు సోమిరెడ్డి రేవంత్ రెడ్డి, విఆర్ఒ చలపతి రావు, హౌసింగ్ ఎఇ రాజారావు, వర్క్ ఇ న్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదంపై 'ఇంటూరి' దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-కందుకూరు

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాద ఘటనపై ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతటి ఘోర ప్రమాదం ఊహించలేనిదని చెప్పారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే వార్త ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సంతానం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

మలేరియా నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

మలేరియా మాసోత్సవాలను పరస్కరించుకోని నగరంలోని ఆకుతోట పట్టణ ఆరోగ్యకేంద్రం పరిధిలోని సర్వేపల్లి కాలువ సెంటర్, కావేరి నగర్ ప్రాంతంలోని సిపిఎం కార్యాలయ ప్రాంతంలో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఎనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా సంక్రమిస్తుందని విపరీతమైన చలితో కూడిన జ్వరం రావడం జరుగుతుందని వెంటనే దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిజిహెచ్ లో వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ. శాంసన్ బాబు ఎస్. రామారావు సబ్ యూనిట్ ఆఫీసర్లు ఏఎన్ఎం ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శేషారెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : డాక్టర్ జెట్టి శేషారెడ్డి పేదలకు మెరుగైన వైద్యసేవలందించారని జెఎస్ ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్ పేర్కొన్నారు. నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో గురువారం శేషారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎస్ ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్, ట్రస్టు సభ్యులు భోగేశ్వర రావు తదితరులు డాక్టర్ జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజా వైద్యునిగా శేషారెడ్డి పేదలకు మెరుగైన సేవలందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెఎస్ ట్రస్ట్, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.



శేషారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

:స్థానిక హరనాధ పురం సెక్షన్‌లో సోలార్ విద్యుత్ వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు శ్రీధర్ ,సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్ బాలచంద్ర మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వాడకం వల్ల కరెంటు బిల్లు ఆదా చేయవచ్చున్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ ని ఎలా ముందుకు తీసుకెళ్తుందో వివరించారు. విజన్ 2047 వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ఈ సోలార్ విద్యుత్ అనేది దానిలో ఒక భాగం అని తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్ , అసిస్టెంట్ ఇంజనీర్స్ గోపాల కష్ణ, సురేష్, విజయ్, ముని శేఖర్ ,జూనియర్ ఇంజనీర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

14న యోగా ప్రదర్శనలు

ప్రజాశక్తి-నెల్లూరు :

జిల్లాలో గుర్తించిన 7,184 ప్రదేశాలలో ఈ నెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన జిల్లా అధికారులు, ఎంపీడీవో లు, మునిసిపల్ కమిషనర్ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందస్తు సన్నాహకంగా 14 వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో గుర్తించిన అన్ని స్థలాల్లో స్థానిక ప్రజలను భాగ స్వాములను చేసి యోగా ప్రదర్శనలు చేయాలన్నారు.

యోగా శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యపడుతుందని నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా), శేషు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్నల్) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం యోగాంధ్ర-2025ను పురస్కరించుకొని బుజబుజనెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చౌకచర్ల భాస్కర్ రెడ్డి యోగా విశిష్టను వివరించారు. యోగా మాస్టర్ పెంచలయ్య, డాక్టర్ బి. సురేంద్రలను శాలువాలతో సన్మానించారు. సెట్నల్ మేనేజర్ బి. శ్రీనివాసరావు, 25వ డివిజన్ కార్పొరేటర్ బి. నరసింహగిరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, గ్రామ పెద్దలు దూడల ప్రసాద్ రావు, పి. నాగేశ్వరరావు, అశోక్, సాయి, రమేష్, హరి నాయుడు, నారాయణ, సుబ్బారావు ఉన్నారు

జెసిబి సీజ్

ప్రజాశక్తి -సైదాపురం

సైదాపురం మండల కేంద్రం లోని కమ్మ వారి పల్లి గ్రామ సమీపంలో నిమ్మ తోట లో జెసిబి సహాయం తో తెల్లరాయి తవ్వకాలు జరుగుతుండగా సమాచారం మేరకు సైదాపురం ఎస్ఐ క్రాంతి కుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. జెసిబిని సీజ్ చేశారు. గోపిదేశీ శివాజీ, కమ్మవారి పల్లి గ్రామనికి చెందిన పల్లెటి రాజేశ్వరరావు, ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

విద్యుత్ అధికారుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి -గుడ్లూరు

విద్యుత్ శాఖకు చెందిన 12 మంది విజిలెన్స్ అధికారులు, 59 మంది సిబ్బంది 31 బందాలుగా ఏర్పడి గుడ్లూరు మండలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఒంగోలు విద్యుత్ విజిలెన్స్ అధికారి జె వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన ఇక్కడ విద్యుత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో విద్యుత్ తనిఖీల వివరాలను వెల్లడించారు. విద్యుత్తు మీటర్లు లేకుండానే అక్రమ కనెక్షన్ ద్వారా విద్యుత్ వినియోగిస్తున్న 13 మందిపై కేసు నమోదు చేసి వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో మొత్తం 2291 విద్యుత్ సర్వీసులు తనిఖీ చేయగా అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న చట్టం 135 ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ వినియోగదారులపై చట్టపరంగా చర్యలు తీసుకొని అపరాధ రుసూలు చేస్తామని హెచ్చరించారు.



కులంపేరుతో దూషించిన గుండుబోయిన నరసింహులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: కులం పేరుతో దూషించిన గుండుబోయిన నరసింహులను వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, అలూరు తిరుపాలు డిమాండ్ చేశారు. మండలంలోని బసవరాజు పాలెం గ్రామంలో గత ఐదు రోజుల క్రితం దళిత యువకుడిని పేర్ల పాటి విజయుని అదే గ్రామానికి చెందిన గుండుబోయిన నరసింహులు విజయ్ వాహనాన్ని ఆపి కులం పేరుతో దూషించాడు. ఈ విషయంపై గ్రామాన్ని గురువారం నేలపాటి రఘురామయ్య, అలూరు తిరుపాలు స్థానిక నేతలు సందర్శించారు. వీరు మాట్లాడుతూ జీవీఎం ఈ గ్రామానికి చెందిన పేర్లపాటి విజయ్ అనే దళిత యువకుడిని అదే గ్రామంలోని యాదవ కులానికి చెందిన గుండు బోయిన నర్సింహులు ఊర్లో దారి గుండా వెళుతున్న విజయ్ మోటార్ సైకిల్ ఆపి మాదిగ కులం పేరుతో దూషించడం జరిగిందని ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినప్పటికీ స్టేషన్ సిఐ నిందితులకు అనుకూలంగా మాట్లాడారు. ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమని పైగా దళితులను సాంఘిక బహిష్కరణ చేయాలని యాదవులు మాట్లాడుకోవడం జరిగిందని దీంతో దళితులు ఆర్డీఓకు, డిఎస్పీలకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ చేస్తానని డిఎస్పీ ఇరు గ్రూపులకు నచ్చ చెప్పారు. కేసు నమోదు చేసినా ఇప్పటివరకు దీనిపై విచారణ చేపట్టలేదన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి దళితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఒక్క అధికారికి కూడా ఈ గ్రామాన్ని సందర్శించి అసలు ఏం జరిగిందో కూడా విచారణ చేయక పోవడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కులవివక్ష పోరాట సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు జి.లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబంతో మాట్లాడుతున్న నాయకులు

వ్యవసాయ మెలకువలపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: వ్యవసాయంలో చేపట్టాల్సిన మెలకువలు, పద్ధతుల గురించి వ్యవసాయ సంచాలకులు గుమ్మడి అనిత రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండలంలోని రేబాల గ్రామ రైతు సేవా కేంద్రంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన స్థానంలో ప్రధాన శాస్త్రవేత్తలు పనిచేస్తున్న డాక్టర్ డివికె నాగేశ్వరరావు (గ్రామస్థాయి ఆగ్రో జియో ఇన్పుట్ మెట్రిక్స్) వ్యవస్థ తాలూకా గురించి, అవసరాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో జి.ఎల్ శివ జ్యోతి, డాక్టర్.కె.కిరణ్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, టిడిపి నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మస్తెపల్లి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ లగంతోటి భాగ్య లక్ష్మి, మస్తానయ్య, దొడ్డ కోదండరామిరెడ్డి, సచివాలయ కార్యదర్శి,రైతులు పాల్గొన్నారు.

'కంచి' ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని కాశీనాయన ఆశ్రమ పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల మౌలిక వసతుల కల్పన కోసం సాంఖ్యక ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ఆర్థిక సహకారం అందజేశారు. గత మార్చి 13వ తేదీన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన పాఠశాల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపిన విషయం విదితమే. దీంతో గురువారం పాఠశాల పున ప్రారంభమవుతుండడంతో పాఠశాల యాజమాన్యాన్ని తన కార్యాలయానికి పిలిచి రూ.లక్ష అందజేసి పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆశ్రమ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ కంచి పరమేశ్వరరెడ్డి అందించిన ఈ సహాయంతో అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి విద్యార్థులలో స్ఫూర్తిని నింపి వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తామని తెలియచేశారు. కంచి పరమేశ్వరరెడ్డి అందించిన ఈ సహాయానికి తాము తమ విద్యార్థుల తరపున కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు.

విమాన ప్రమాదం దురదృష్టకరం

ప్రజాశక్తి-కావలి: అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బీజే మెడికల్ కాలేజ్ మెస్ పై విమానం కూలడంతో విమానం లోని ప్రయాణికులతో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసిందని మాజీఎం.ఎల్.ఎ.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలన్నారు అదే విధంగా క్షతగాత్రులకు వెంటనే సరైన వైద్య సదు పాయం అందించాలని కోరుకుంటున్నన్నారు..వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఉక్కు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: విశాఖ ఉక్కు కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ఎఐటియు అధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మెనిపల్లి శంకర్ కిషోర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధాని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇవ్వాల్సిన గనుల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తుందని చెప్పారు. రమేష్ నాయుడు నియోజకవర్గంలో గల నక్కలపల్లి లో ఇంటర్నేషనల్ బరిస్ ఓర్ కర్మాగారం కోసం కేంద్రం నుంచి ఎన్ఎంసిలు ప్రయత్నిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన నిధులలో కోతలు కోస్తుందని ఉద్యోగుల తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ట్రంకు రోడ్డులోని గాంధీ బొమ్మ వద్ద ధర్నా నిర్వహించామన్నారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించామన్నారు. కార్యక్రమంలో పి.సుబ్బారాయుడు, అంజి నేయులు, సిరాజ్, షాన్వాజ్, ముక్తియార్, సుధాకర్, నాగరాజు, మల్లి, అంకయ్య, ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

"గండికోట"కు పర్యావరణ ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్లాస్టిక్ పై పోరు, ఇందన వనరుల సమర్థ వినియోగం, ఆదర్శ పరిరక్షణ, మొక్కల పెంపకం, గ్రీన్ హైడ్రోజన్ పై నిరంతరం అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఉపాధ్యాయులు, సామాజికవేత్త గండికోట సుధీర్ కుమారుని పర్యావరణ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గుజరాత్ లోని పీపీ సవాని విశ్వవిద్యాలయం వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ ప్రశంసా పత్రాన్ని ఆన్లైన్ ద్వారా అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రశంసా పత్రాన్ని బుచ్చిరెడ్డిపాలెం ఎంఈఓ ఎం. శ్రీహరి, డిప్యూటీ ఎంఈఓ నారాయణరెడ్డి అందజేసి అభినందించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని తెలిపారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న అందుకున్న గండికోటను ఉపాధ్యాయులు స్నేహితులు అభినందించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ప్రపంచ బాలిక కార్మిక వ్యతిరేక దినోత్సవం జూన్ 12 ను పురస్కరించుకొని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెంగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్ కె అనిల్ కుమార్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అదేవిధంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ 2 సాయి సాయి ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి మేడం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ కచ్చితంగా బడికి పంపించాలని, పనులకు పంపించకూడదని తెలిపారు. ఎంఈఓ సాయిప్రసాద్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు తల్లికి వందనం లాంటి, వివిధ పథకాలను కూడా అమలు చేస్తున్నారని తెలియజేశారు.


ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని గన్నేపల్లి పంచాయతీలో ఐదు రోజులుగా ప్రారంభమైన శ్రీ ఆది పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలు గురువారంతో వైభవంగా ఐదో రోజు పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలతో భక్తులకు దర్శనం మేళతాళాల బాణాసంచాల నడుమ గ్రామోత్సవం పండ భజన నత్యాలతో గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు ఎడ్ల పందాలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఎడ్లబండ్ల పోటీలకు కడప జిల్లా నుండి రెండు జతల ఎడ్ల వచ్చాయని మొదటి ప్రైజ్ కడప జిల్లా బద్వేలు కమ్మరి కుంట గ్రామం కు చెందిన చిమకొండ రసూల్ 1862 మీటర్ల ఆదిక్యంతో మొదటి విజేతగా 30 వేల రూపాయలు దక్కించుకున్నారన్నారు, రెండవ ప్రైజ్ కడప జిల్లా రాళ్ళ పల్లి ఓబుల్ రెడ్డి 1515.5 మీటర్లతో రెండవ స్థానం 20వేల రూపాయలు దక్కించుకున్నారు. ఈ ఉత్సవాలు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు వారి సిబ్బంది సహకారంతో ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

18ఏళ్లుగా భూమి కోసం పోరాటం

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండలం, వెలుపోడులో గత 18 సంవత్సరాలుగా నిరు పేదలైన బాధితులు తమకు కేటాయించిన భూమికోసం పోరాడు తున్నారు. చేతిలో పట్టా కాగితాలు ఉన్నా భూమి ఎక్కడుందో తెలియక కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరిలో చాలా మంది కాటికి కాళ్లు చాపుకునే స్థితిలో ఉన్నారు. కనీసం చనిపోయే ముందైనా భూమిని దక్కించుకుంటామో లేదో అని కనిపించిన అధికారినల్లా వేడుకు ఒంటున్నారు. వీరి 18 ఏళ్ల పోరాటానికి ప్రతిఫలంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చొరవతో తహశీల్దార్ పి కృష్ణ, రెవెన్యూ అధికారులు గురువారం గ్రామానికి చేరుకుని గ్రామసభ నిర్వహించారు. లబ్ధిదారుల దగ్గర ఉన్న పట్టా కాగితాలు పరిశీలించి భూమిని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న అధికారి

వివరాల్లోకి వెళితే వెలుపోడుకు చెందిన 258 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ సామాజిక వర్గాల్లోని నిరుపేదలు 258 మందికి 2007లో సుమారు 380 ఎకరాలకు అధికారులు పట్టాలు పంపిణీ చేశారు. వీరికన్నా ముందు 1996లో మరో ఆరుగురికి కూడా ఇదే ప్రాంతలో భూమిని కేటాయిస్తూ పట్టాలు మంజూరు చేశారు. సర్వే నంబర్లు 120, 124, 341 సర్వే నంబర్ల పేరుతో పట్టా కాగితాలు పంపిణీ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ భూమిని చూపించలేదు. సుమారు 18 సంవత్సరాల నుంచి లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ అధికారులు కాలయాపన చేయడం తప్ప బాధితుల గోడును పట్టించుకోలేదు. సంవత్సరాల తరబడి తిరుగుతున్నా, అధికారులు స్పందించకున్నా బాధితులు మాత్రం పట్టువదలకుండా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి తమ సమస్య మొరపెట్టుకోగా ఆయన వెంటనే స్పందించారు. బాధితులకు సత్వరమే న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించడంతో ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి అర్హులకు న్యాయం చేసే ప్రక్రియ చేపట్టారు అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ఒక్కరికీ భూములు వెలుపోడులో పట్టాలు కలిగి ఉండి, స్థానికంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే వారి భూములకు హద్దులు చూపిస్తాం. పట్టాలు అన్యాక్రాంతమైనా, స్థానికేతరుల పేర్లతో ఉన్నా రద్దు చేసి అర్హులకు కేటాయిస్తాం. ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పమిడి రవికుమార్ చౌదరి, మండల హనుమంతరావు, జలదంకి శ్రీహరి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి:సిపిఎం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 30 ప్రకారం పట్టణంలో, ప్రభుత్వ స్థలాలలో, నివాసం ఉంటున్న పేదలకు 150 గజాల స్థలం క్రమబద్ధీకరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు.గురువారం అయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోప్రభుత్వ స్థలాలలో ఎన్నో ఏళ్ల నుంచి వందలాది మంది నిరుపేదలు నివాసాలు ఉంటున్నారన్నారు. వీరిక ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ నివాసం ఉంటున్న దగ్గరే ఇలా పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించిన సందర్భం లేదన్నారు.ఎన్నికలప్పుడు ఓట్లు దండుకునేందుకు నాయకులు వాగ్దానాలు చేస్తారని, గెలిచిన తరువాత అవి అమలు కావని, పేదలకు ఇచ్చిన హామీలు నీటి మూటలగానే మిగులు తున్నా యన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో. నెంబర్ 30తీసుకొచ్చి ఆర్నెల్లు అవుతున్నప్పటికీ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా ఇళ్ల స్థలాలు లేని పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, గట్టి ఇల్లు కట్టిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఇప్పటికి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. ఇళ్ల స్థలాలు కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు.టిడ్కో అపార్ట్మెంట్లు పూర్తయి ఉన్నప్పటికీ, ఇంకా కొంతమందికి ఇల్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ ఇల్లు ఇచ్చేందుకు రకరకాల కారణాలతో లబ్ధిదారులకు ఇవ్వకుండా వందల ఇళ్ల ఆపివేసి ఉన్నారన్నారు. జగనన్న ఇళ్లుమధ్యలో ఆగిపోయి ఉన్నాయన్నారు. నిర్మాణాలు ఆగిపోయి, ఉన్న ఇళ్లను త్వరగా పూర్తిచేసి, లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు నిర్మాణాల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మాణాలు చేపట్టా లని సిపిఎం ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన చేపడుతామని తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎన్ రవి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జువాలజీ ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతపై ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఆయనను పెద్దిరెడ్డిపల్లి పాఠశాల పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువతో సత్కరించ స్వీట్స్ అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి శివాజీ మాట్లాడుతూ గతంలో మేము ఈ పాఠశాలలో చదువు తున్నప్పుడు మాకు ఉపాధ్యాయులుగా విద్యను అందించి మరల పదోన్నతపై ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా రావడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నవీన్, నాగార్జున, లోకేష్, శ్రీమన్, రవి పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

పలుచోట్ల కూటమి పాలన సంబరాలు

ప్రజాశక్తి-బిట్రగుంట: కూటమి ప్రభుత్వం ఏడాదైన సందర్భంగా కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండల టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో బోగోలు నాయకుల తో కలిసి కేకు కట్ చేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి బోగోలు బజార్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కావలి నియోజకవర్గం శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండలంలో రోడ్లు, డ్రైయినేజీ కాలువలు, వీధిలైట్లు, విద్యుత్ సమస్యలను, నీటి సమస్యలను రైతు సమస్యలను, భూ సమస్యలను సంవత్సరం పాలనలో ఎన్నో తీర్చారని తెలిపారు. శాసనసభ్యులు సహకారంతో బోగోలు మండల అభివద్ధికి అందరూ సహకరించాలి కోరారు. కార్యక్రమంలో బోగోలు ప్రధానకార్యదర్శి లేలపల్లి సుదీర్ , లక్కాకుల మాధవరావు, రఘురాం నాయుడు, మద్ది బోయిన వెంకటేశ్వర్లు, గన్నిటినేని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


బిట్రగుంటలో

ప్రజాశక్తి-కావలి: ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలమైన సందర్భంగా జనసేన పార్టీలో సంబరాలు చేసుకున్నారు.. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి, 12వ తారీకు సంవత్సరకాలమై, విజయవంతంగా నడుస్తున్న సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు టిడ్కో కో చైర్మన్ గౌరవనీయులు వేములపాటి అజయ్ కుమార్ సారధ్యంలో నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య సలహ మేరకు గురువారం కావలిలోని బ్రిడ్జి సెంటర్లో జన సైనికులు, వీర మహిళలు ఆనందోత్సాహంతో కేక్ కట్ చేసి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, పట్టణ ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట శరన్, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటే శ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: ప్రమాణం చేసి నేటికి సంవ త్సరం గడిచిన సందర్భంగా వారికి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ శు భాకాంక్షలు తెలిపారు. అయన మాట్లాడుతూ నా తరుపున మా జనసేన నాయకులు, వీరమహిళలు , జనసైనికుల పవన్ కళ్యాణ్ అభిమానుల తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న పంచాయతీ రాజ్, ఫారెస్ట్ , సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ మంత్రిత్వ శాఖా మాత్యులుగా అనేకసౌకర్యాలు కల్పిస్తున్నారు.

ప్రజాశక్తి-సంగం: స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లో టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా టీడీపీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో సంగం సొసైటీ త్రీ మెన్ కమిటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ ,మహిళా నాయకురాలు మంజుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి" ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.కూటమి పాలన ఏడాది పూర్తవడం అభినందనీయ మన్నారు.సూపర్ సిక్స్ పథకాల అమలు కు టీడీపీ ప్రభుత్వంశ్రీకారంచుట్టిం దన్నారు. విధ్వంసం ,రాక్షస పాలన నుంచికూటమి ప్రభుత్వం ప్రగతిపథంలో నడిపిస్తుందన్నారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబునాయుడు, జి. రాజ్ కుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, మన్నవ రవి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.


కావలిలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ పాలనలో భరోసా కు మరో పేరు... దర్శినికత కలిగిన ప్రజానేత అభివద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి కొనియాడారు.. గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు , రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు (తెలుగుదేశం, జనసేన) కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న అన్న క్యాంటీన్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు తెలుగుదేశ పార్టీ నాయకులు, కార్యకర్తలు. పై కార్యక్రమంలో భాగంగా అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. టిడిపి నాయకులు. చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏడాది సమయంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వహించిందని తెలియజేశారు. ఆత్మకూరు నియోజవర్గం అభివృద్ధి కోసం మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో దావా పెంచల రావు, నీటి సంఘం అధ్యక్షులు మాదాల మస్తానయ్య నాయుడు పిడికిటి వెంకటేశ్వర్లు , దాసరి మధు, కొప్పోలు చిన్నపరెడ్డి , భాస్కర్ రెడ్డి , మహబూబ్ బాషా , వేణు , పొడమేకల పెంచలయ్య పాల్గొన్నారు.


ఆత్మ కూరులో

తహశీల్దార్‌గా రామ్మోహన్

ప్రజాశక్తి - ఉదయగిరి : విధి నిర్వహణ అంకిత భావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎల్. రామ్మోహన్ గురువారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు కలెక్టరేట్ లో డిటిగా విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా ఉదయగిరి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టా మన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎం. సుభద్ర సైదాపురం మండలంకు బదిలీ అయినట్లు తెలిపారు.

విద్యుత్ షాక్ తో గేదె మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు: విద్యుత్‌షాక్‌తో గేదె మృతిచెందిన ఘటన మండలంలోని వేంపాడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామం లోని ఓ రైతు పొలంలో అదే గ్రామానికి చెందిన రైతు నూతలపాటి పెద్ద వెంగళరావు గేద విద్యుత్ షాక్ తో మతి చెందింది. గేద విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. తమపై దయచూపి ఆదుకోవాలని రైతు పేర్కొన్నారు

డిపో మేనేజర్ బదిలీ

ప్రజాశక్తి-కావలి: ఎపిఎస్ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మన జిల్లాలోని కందుకూరు డిపోకు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా కావలి నుండి కందుకూరుకు బదిలీ అయినప్పటికీ కావలి డిపోకు పూర్తి అదనపు బాధ్యత (యఫ్ ఏ సి)తో కావలి డిపో మేనేజర్ గా కొనసాగుతారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: నెల్లూరు రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్ వద్ద మృతదేహం లభ్యమైందని ఆర్‌పి ఎస్‌ఐ ఎన్.హరిచందన తెలిపారు. గుర్తు తెలియని మృతుడు (40) ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎఎస్‌పేట తహశీల్దార్‌గా అనిల్‌కుమార్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల నూతన తహశీల్దార్ గా కే. అనీల్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీరామకృష్ణ పదవీ విరమణ చేయగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో డీ.ఏ.వో గా విధులు నిర్వహిస్తున్న అనీల్ కుమార్ ఏఎస్ పేట తహసీల్దార్ గా నియమితులయ్యారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలం, వేగూరు గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని కోవూరు తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రీ సర్వేకు సంబంధించి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ గ్రామంలో భూముల రీ సర్వేకు ఐదు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వారు అడిగిన సమాచారాన్ని సకాలంలో అందించేలా తగు చొరవ తీసుకో వాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఈ రీ సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులు రీ సర్వేకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే వాటిని లిఖితపూర్వకంగా తగు సమాచారంతో సర్వే బృందాలకు గానీ, తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జునరావు, గ్రామ సర్పంచ్ అమరావతి, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అశ్వవాహనంలో ఆదిశంకరుడు

ప్రజాశక్తి కోవూరు: స్థానిక గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరా మయ్య స్వామి ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్ధంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు.

ఏపీపీ మాల్యాద్రికి ఘన సన్మానం

ప్రజాశక్తి-కోవూరు: ఉద్యోగోన్నతి పై నెల్లూరుకు బదిలీ అయిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ) మాల్యాద్రిని గురువారం స్థానిక మేజిస్ట్రేట్ కోర్టులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి శివ నమ్రత మాట్లాడుతూ ఏపీపీ మాల్యాద్రి బాధితుల పక్షాన సమర్థవంతంగా కేసుల్ని నడిపిం చారని చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ మాల్యాద్రి శక్తివం చనలేకుండా కోర్టులో వాదించారని పలువురు న్యాయ వాదులు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.సునీల్‌కుమార్, సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ న్యాయవాదులు సీహెచ్ శ్రీనివ ాసులురెడ్డి, జీ శ్యామా చార్యులు, జక్కా శేషమ్మ, సీహెచ్ తిరుమలేష్ తదితరులు మాట్లాడారు.


కిట్లు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కిట్లను మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానికప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు ఆయన పంపిణీ చేసి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఈ కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అవకాశాన్ని విద్యార్థులు విద్యార్థులు ఉపయోగించుకొని విద్యను చక్కగా అభ్యసించాలని ఆకాంక్షించారు.

ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సంగం: మండలంలోని అన్నారెడ్డిపాలెంలోని ఆత్మారామ స్వామి ఆలయం లో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. బ్రహ్మోత్సవాల లో భాగంగా రథోత్సవం వైభవంగా జరిగింది.ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి రథం పై కొలువు దీర్చి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం గ్రామ పురవీధులలో రథోత్సవం వైభవంగా సాగింది.పులగం మల్లారెడ్డి వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు రథోత్సవానికి ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజేష్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్ . వేగూరు అంగన్వాడీ కేంద్రంలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో ఆట పాటల ద్వారా విద్యను అందించడమే కాకుండా వారికి బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు నిండిన 15 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి. రమణమూర్తి, జి. వెంకటరామిరెడ్డి, వి. అమ్ములరాజ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, వైద్య సిబ్బంది, తల్లులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్ పేట: మండలంలోని అనుమసముద్రంపేట సెక్టార్‌లో రాజవోలు గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం, అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కస్తూరి మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ విజయలక్ష్మి , కాజా మస్తాన్ వలి, అంగన్వాడి కార్యకర్తలు ఎం. కామాక్షమ్మ ,జి. మహేశ్వరి ,ఎన్. వనజ, ఎన్. వజ్రమ్మ , హసీనా పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండల కేంద్రంలోని మిక్స్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ రాధ నిర్వహిం చారు.ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలందరికి ఒకే సారి అక్షరాభ్యాసం చేయడం ద్వారా వారికి అక్షరాలను పరిచయం చేస్తారు.అక్షరాలను సులభంగా నేర్పడానికి ఆటపాటలు ద్వారా పరిచయం చేస్తారు.పిల్లలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా అక్షరాభ్యాసం కోసం సిద్ధంగా ఉంటారు.పిల్లలు అక్షరాలు నేర్చుకోవడానికి మంచి వేదికగా అంగన్వాడీ కేంద్రం సహాయ పడుతుంది.అంగన్వాడీ కేంద్రాలద్వారా పిల్లలకు అందించే అక్షరాభ్యాసం పిల్లల భవిష్యత్తుకు మంచి ప్రారంభం అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతమ్మ, చంద్రకళ, సుభాషిణి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం గురువారం మండలంలో సెక్టార్లు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్వైజర్ స్వర్ణ నిర్మల మాట్లాడుతూ సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించి మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అని చెప్పారు. ప్రయివేటు స్కూలుకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యను బోధించడం జరుగు తుందన్నారు. ఆమె పిల్లల తల్లులతో మాట్లాడారు. పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు రమిజా, యాస్మిన్, నాగరాజమ్మ, శాంతి పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పరిశీలన

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ డివిజన్ పరిధిలోని అన్నిస్కూల్స్, కాలేజీలు పున్న ప్రారంభమైన తరుణంలో స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లాలంటే ఖచ్చితంగా బస్సులు, మేజిక్ వ్యాన్లు , ఆటోల ద్వారా విద్యార్థులు ప్రయాణించి, స్కూల్ కు చేరుకొని విద్యనభ్యసించి తిరిగి తమ తమ ఇంటికి వెళు తుంటారు. సంబంధిత మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు వారు అన్ని రికార్డులను పరిశీలించి, ఇటు వంటి ప్రమాదాలు నివారించాలని సామాజిక కార్యకర్త న్యాయవాది ఇసకల సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి: కావలి సబ్ జైల్, వెంగళరావు నగర్ పి.హెచ్. సి, డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సబ్ జైలులో ఖైదీల పరివర్తన, నేర ప్రవృత్తి, ఆరోగ్యంపై అవగాహన కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కె.చిన్న సుబ్బయ్య , డాక్టర్ మహేష్, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనో హరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి , లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి , కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటాలు బహూకరణ

ప్రజాశక్తి-దుత్తలూరు

నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంగమాంబ అమ్మవారి పేరంటాల బ్రహ్మోత్సవాల సందర్భంగా వెంగమాంబ గురవయ్య దంపతుల ఉత్సవ విగ్రహాలకు లెక్కల వెంగళరెడ్డి, లక్ష్మి దంపతులు వెండి కిరీటాలు బహూకరించారు. సుమారు అరకేజీ బరువు గల ఈ కిరీటాలను ప్రత్యేకంగా తయారు చేయించనట్లు వెంగల్ రెడ్డి లక్ష్మీ దంపతులు తెలిపారు అనంతరం దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కోసం తయారు చేసిన వెండి కిరీటాలు ను దేవాదాయ శాఖ అధికారులకు అందజేశారు.

In the Court of the VII[th] Addl. District Judge : Nellore
I.A.No. 507 / 2023
O.S.No. 11 / 2018

Rajaneni Srinivasulu - Petitioner/ Plaintiff
Vs
1. **Seelamsetty Suresh** (Died)
2. **Seelamsetty Ramesh**
3. **Seelamsetty Suneetha**
- Respondents / Defendants
4. **Seelamsetty Babitha**
5. **Seelamsetty Akhil** - 4th and 5 Respondents / Proposed LRS of Deceased 1st Defendant

Notice

To,
R4. Seelamsetty Bobitha, W/o Late **Suresh,**
R5. Seelamsetty Akhil, S/o Late **Suresh,**
Residing at Door No. 28-3-29, Near H.P. Petrolpump, Mypadu Road, Nellore City, Nellore District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన శీలంశెట్టి సురేష్ చనిపోయినందున మీరు అనగా 4 వ రెస్పాండంట్ అతనికి భార్య అయి, 5 వ రెస్పాండంట్ కుమారుడుగా అయి వున్నారు. సకాలంలోలో మిమ్మల్ని దావాలో లీగల్ రిప్రెసెంటివ్స్ గా చేర్చనందున మిమ్మల్ని గౌరవనీయులైన కోర్టు వారు అంబెట్మెంట్, చేసిన పిదప పిటిషనరు, అంబెట్మెంట్ సెట్ అసైడ్ చేయమని వేసినందున, పై కేసు పై మీకు నోటీసు నిమిత్తం **తే30-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బోమిడి సంజీవయ్య
పి.మాధురి
సిహెచ్.రాజేంద్రప్రసాద్ బాబు
ఎన్.ప్రసాద్
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, గూడూరు.